ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పాకిస్థాన్ ఆక్రమిత జమ్ము కాశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘనను మన దేశం ఖండించింది. PoJK లో వందలాది మంది బడి పిల్లలు నిరసన ప్రదర్శన నిర్వహించారు.
2. క్రిటికల్, వ్యూహాత్మక ఖనిజాల వేలం ఎనిమిదవ విడతాను కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు ప్రారంభిస్తారు.
3. మారుతున్న కాలానికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే హక్కు పార్లమెంట్ కి ఉండడం మన ప్రజాస్వామ్య స్థిరత్వానికి సంకేతమని ఉపరాష్ట్రపతి సీ పీ రాధాకృష్ణన్ చెప్పారు.
4. ఫీఫా ప్రపంచ కప్పు ఫుట్ బాల్ పోటీలో స్పెయిన్ ఫ్రాన్స్ ని ఓడించి ఫైనల్ కి చేరుకుంది. మొదటి వన్డే మ్యాచ్ లో భారత్ – ఇంగ్లాండ్ పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

-------------------------------

**REV MEA BRIEFING**

పశ్చిమ ఆసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలను తాము నిశితంగా గమనిస్తున్నామని ప్రభుత్వం ఈ రోజు తెలిపింది. హార్ముజ్ జలసంధి ద్వారా సురక్షితమైన, ఆటంకాలు లేని నౌకాయానం వాణిజ్య ప్రయాణాలు సాగాలని మన దేశం మరోసారి పిలుపునిచ్చింది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజల ఆర్థిక, ఇంధన భద్రతను నిర్ధారించడానికి ఇది అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇరాన్ డిప్యూటీ చీఫ్

ఆఫ్ మిషన్‌ను పిలిపించిన అనంతరం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసిందని ఆయన తెలిపారు. భారత్ తన తీవ్ర ఆందోళనలను ఇరాన్ కు తెలియజేసిందని అక్కడ జరిగిన పరిణామాలను తీవ్రంగా ఖండించిందని జైస్వాల్ చెప్పారు. ఇరాన్ దాడుల్లో ఒక భారతీయుడు మరణించాడని పలువురు భారతీయ పౌరులు గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ దాడులను వీలైనంత త్వరగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, ఈ విషయంపై ఇరాన్ వైఖరి పట్ల భారత్ తన తీవ్ర నిరసనను వ్యక్తం చేసిందని ప్రతినిధి తెలిపారు. పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో జరుగుతున్న నిరసనలపై ఒక ప్రశ్నకు ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ, PoJKలో జరుగుతున్న నిరసనలు దశాబ్దాలుగా పాకిస్తాన్ సాగిస్తున్న క్రమబద్ధమైన దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ దాని అక్రమ, బలవంతపు ఆక్రమణలో ఉన్న ప్రాంతాలలో జరుగుతున్న పరిపాలనాపరమైన అణచివేత యొక్క ప్రత్యక్ష పరిణామమేనని అన్నారు. స్థానిక ప్రజల సహేతుకమైన ఫిర్యాదులను పరిష్కరించడానికి బదులుగా, పాకిస్తాన్ ప్రభుత్వం అత్యంత క్రూరమైన పోలీసు బలప్రయోగం చేసిందని, నిరాయుధ పౌరులపై ప్రాణాంతక శక్తిని ఉపయోగించిందని, దీనివల్ల విషాదకరమైన మరణాలు సంభవించాయని ఆయన చెప్పారు. ఈ అరాచకాలు దురాగతాలకు పాకిస్తాన్‌ను పూర్తిగా బాధ్యులను చేయాలని న్యూఢిల్లీ అంతర్జాతీయ సమాజం నుండి ఆశిస్తోందని ఆయన అన్నారు.

**BYTE - RANDHIR JAISWAL**

**NSD**

**------------------------**

**PoJK - STUDENT PROTEST**

పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లోని రావాలాకోట్ ఈద్గా మైదానంలో వందలాది మంది పాఠశాల విద్యార్థులు తమ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి యూనిఫామ్‌లలో తరలివచ్చి, ఆక్రమిత ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యం సాగిస్తున్న క్రూరమైన అణచివేతను తీవ్రంగా ఖండించారు. సోమవారం నాడు పాఠశాల విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి, శాంతికి చిహ్నంగా తెల్ల జెండాలను ఊపుతూ, "అంతర్జాతీయ మీడియా మాకు కవరేజ్ ఇవ్వాలి" అని

రాసి ఉన్న బ్యానర్లను ప్రదర్శిస్తూ, పాకిస్తాన్ సైన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్ దళాలు జరిపిన క్రూరమైన అణచివేత చర్యలలో డజన్ల కొద్దీ పౌరులు మరణించారని గాయపడ్డారని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ ప్రాంతం ప్రస్తుతం కఠినమైన దిగ్బంధనం, కర్ఫ్యూ పూర్తి కమ్యూనికేషన్ల నిలిపివేత (బ్లాకౌట్) పరిధిలో ఉన్నప్పటికీ, PoJK వ్యాప్తంగా జరుగుతున్న ఈ నిరసనలు ఈ ప్రాంతానికి పాకిస్థాన్ కు ఉన్న దశాబ్దాల నాటి ఉద్రిక్తతను తెరపైకి తెచ్చాయి.

**NSD**

------------------------

**MINES- AUCTION**

క్రిటికల్ స్ట్రాటజిక్' ఖనిజ బ్లాకుల ఎనిమిదో విడత వేలాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించనున్నారు. తొమ్మిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న 20 కీలక వ్యూహాత్మక ఖనిజ బ్లాకులు ఇందులో ఉన్నాయని, వీటిలో కొత్తగా గుర్తించిన 13 బ్లాకులతో పాటు రెండవ ప్రయత్నం కింద ఆఫర్ చేస్తున్న 7 బ్లాకులు కలిసి ఉన్నాయని గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఖనిజాల జాబితాలో మాలిబ్డినం, గ్రాఫైట్, గ్లకోనైట్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (అరుదైన భూ ఖనిజాలు), టైటానియం, టంగ్స్టన్, పొటాష్, లిథియం, సీసియం రుబీడియం ఉన్నాయి. క్లీన్ ఎనర్జీ (స్వచ్ఛమైన ఇంధనం), అధునాతన తయారీ రంగం, ఎరువులు, రక్షణ ఇతర వ్యూహాత్మక రంగాలకు ఈ ఖనిజాలు ఎంతో కీలకమైనవి. ఇప్పటివరకు ఏడు విడతల వేలం పూర్తి కాగా, మంత్రిత్వ శాఖ మొత్తం 88 కీలక వ్యూహాత్మక ఖనిజ బ్లాకులలో 56 బ్లాకులను విజయవంతంగా వేలం వేసి, 63 శాతానికి పైగా విజయవంతమైన రేటును సాధించింది. వరుస వేలం రౌండ్లలో పరిశ్రమల నుండి లభించిన బలమైన స్పందన, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారదర్శక, పోటీతత్వ మార్కెట్ ఆధారిత వేలం విధానంపై పెట్టుబడిదారులలో పెరుగుతున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

------------------------

**JAL SHAKTI**

జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని త్రాగునీరు  పారిశుధ్య విభాగం 10వ ఎడిషన్ 'డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ పేజల్ సంవాద్' కార్యక్రమాన్ని నిర్వహించింది. సమాజ భాగస్వామ్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో స్థిరమైన త్రాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడానికి, జల్ జీవన్ మిషన్ (JJM) 2.0 అమలును వేగవంతం చేయడంపై ఈ కార్యక్రమంలో చర్చించారు. నీటి సరఫరా సేవల గురించి వివరిస్తూ, ఈ విభాగపు కార్యదర్శి అశోక్ కె.కె. మీనా మాట్లాడుతూ.. 'జల్ సేవా ఆంకలన్' కింద దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షకు పైగా పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ, పర్యవేక్షణతో పాటు ఈ మిషన్ కింద సృష్టించబడిన ఆస్తుల బాధ్యతను ఇకపై గ్రామ పంచాయతీలు, గ్రామ నీరు  పారిశుధ్య కమిటీలు చూసుకోవాలని ఆయన చెప్పారు.

**NSD**

------------------------

**VP- BOOK RELEASE- B R GAVAI**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు మాట్లాడుతూ, భారతదేశ ప్రజాస్వామ్య స్థిరత్వానికి  జాతీయ సమగ్రతకు రాజ్యాంగమే పునాది అని, అదే సమయంలో మారుతున్న కాలానికి అనుగుణంగా దేశ అవసరాలను తీర్చడానికి రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని నొక్కిచెప్పారు. న్యూఢిల్లీలో The Voice of Justice: Justice Gavai Speaks అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకం భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రసంగాలు, ఉపన్యాసాలు  ఆలోచనల సంకలనం. అనుభవం, రాజ్యాంగ క్రమశిక్షణ  ప్రజా బాధ్యతలతో కూడిన న్యాయపరమైన ఆలోచనలను ప్రతిబింబించే ఒక ముఖ్యమైన రాజ్యాంగ పత్రంగా ఈ పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి అభివర్ణించారు. రాజ్యాంగబద్ధత, చట్టబద్ధమైన పాలన, సామాజిక న్యాయం  ప్రజాస్వామ్య పరిపాలనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, ఇది భారతదేశంలో రాజ్యాంగ చర్చలను  చట్టపరమైన విద్వత్తును మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

**BYTE- VICE PREZ**

**NSD**

------------------------

**NASA - ANIL MENON**

భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి అనిల్ మీనన్ నిన్న రాత్రి భారత కాలమానం ప్రకారం రాత్రి 08:17 గంటలకు రష్యాకు చెందిన సోయుజ్ ఎంఎస్-29 (Soyuz MS-29) వ్యోమనౌక ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి దూసుకెళ్లారు. శాస్త్రీయ పరిశోధనలు సాంకేతిక ప్రదర్శనలపై దృష్టి సారించే ఎనిమిది నెలల సుదీర్ఘ మిషన్‌తో ఆయన తన తొలి అంతరిక్ష యాత్రను ప్రారంభించారు.

**NSD**

------------------------

**FOOTBALL - FIFA WORLD CUP**

స్పెయిన్ ఫిఫా ప్రపంచ కప్ 2026 ఫైనల్లోకి దూసుకెళ్లింది. గత రాత్రి అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ స్టేడియంలో జరిగిన మొదటి సెమీఫైనల్ పోరులో ఫ్రాన్స్‌పై 2-0 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. తమ మొదటి ప్రపంచ కప్ ట్రోఫీని గెలుచుకున్న పదహారేళ్ల తర్వాత, La roja అని పిలిచే స్పెయిన్ జట్టు ఆదివారం రాత్రి న్యూజెర్సీలోని MetLife స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో అర్జెంటీనా లేదా ఇంగ్లాండ్‌తో తలపడనుంది. కాగా, ఈరోజు రాత్రి అట్లాంటా స్టేడియంలో జరగనున్న మరో సెమీఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

**NSD**

------------------------

**CRICKET - IND VS ENG**

బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో గత రాత్రి జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి వన్డే ఇంటర్నేషనల్‌లో భారత్ ఇంగ్లాండ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో టీ20, టెస్టుల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో తమ ఓటముల పరంపరకు తెరదించుతూ భారత జట్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్లు తమ తదుపరి రెండో వన్డేలో రేపు కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్‌లో తలపడనున్నాయి.

**NSD**

------------------------

**MINES- AUCTION**: Union Minister of Coal and Mines G. Kishan Reddy will launch the Eighth Tranche of Auction of Critical and Strategic Mineral Blocks in New Delhi today. Ministry of Mines has said that it comprises 20 critical and strategic mineral blocks spread across nine States, including 13 newly identified blocks and 7 blocks being offered under the second attempt. The mineral portfolio includes Molybdenum, Graphite, Glauconite, Rare Earth Elements, Titanium, Tungsten, Potash, Lithium, Cesium and Rubidium. These minerals are critical for clean energy, advanced manufacturing, fertilisers, defence and other strategic sectors.With seven tranches of auction completed, the Ministry has successfully auctioned 56 out of 88 critical and strategic mineral blocks, achieving a success rate of over 63 percent. The Ministry said, the strong industry response across successive auction rounds reflects growing investor confidence in the Government's transparent, competitive and market-driven auction framework.

**JAL SHAKTI**: Department of Drinking Water and Sanitation (DDWS) under the Ministry of Jal Shakti today organised the 10th edition of the District Collectors' Peyjal Samvad through video conferencing. The programme deliberated on accelerating the implementation of Jal Jeevan Mission (JJM) 2.0 for strengthening sustainable rural drinking water service delivery through community participation. Highlighting water service delivery, Secretary of the department, Ashok K.K. Meena noted that over one lakh activities have already been executed nationwide under the Jal Seva Aankalan. He emphasised that the operation and maintenance of rural water supply systems and the assets created under the Mission, must now be maintained by Gram Panchayats and Village Water and Sanitation Committees.

**PoJK - STUDENT PROTEST**

Hundreds of school children in uniforms, accompanied by their teachers and parents, gathered at Rawalakot's Eidgah Ground in the Pakistan Occupied Jammu & Kashmir (PoJK), condemning the Pakistani military's brutal crackdown in the occupied territory. School going students turned out in large numbers on Monday, waving white flags as symbol of peace and carrying banners that read "International Media Give Us Coverage", and raising slogans against the Pakistani Army.

These ongoing protests across PoJK have emerged as a direct challenge to Islamabad's long-standing control in the region, with Pakistani forces unleashing a brutal crackdown that reportedly left dozens of civilians dead and injured, while the region remains under a strict blockade, curfew, and a total communications blackout.

**NASA - ANIL MENON**

Indian-origin NASA astronaut Anil Menon lifted off to the International Space Station (ISS) aboard Russia's Soyuz MS-29 spacecraft at 08:17 PM, Indian Time, yesterday. This marks the beginning of his first spaceflight on an eight-month mission focused on scientific research and technology demonstrations.

**FOOTBALL - FIFA WORLD CUP**

In Football, Spain stormed into the final of FIFA World Cup 2026 after producing a commanding 2-nil victory over France in the first semi-final clash at Dallas Stadium in Texas, U.S. last night. Mikel Oyarzabal opened the scoring in the 22nd minute, before Pedro Porro made sure of the win with a brilliant second goal. Sixteen years since winning its first World Cup trophy, La Roja will face Argentina or England in final at New Jersey’s MetLife Stadium on Sunday night. In another semi-final clash, defending champions Argentina will face England tonight at Atlanta Stadium. The match is scheduled to begin at 12.30 AM, Indian Time on Thursday.

**CRICKET - IND VS ENG**

In Men's Cricket, India defeated hosts England by 6 wickets in first One-Day International of 3-match series at Edgbaston in Birmingham last night. With this, the Men-in-Blue now lead the series 1-nil, ending their losing streak in International Cricket.

**MEA BRIEFING**

New Delhi has said that it is closely following the developments in West Asia. It has again called for safe and unimpeded navigation and the flow of commerce through the Strait of Hormuz. Briefing media in New Delhi this evening, spokesperson of the Ministry of External Affairs Randhir Jaiswal said, this is key for ensuring the economic and energy security of people across the world. He said, the Ministry has issued a statement after

summoning the Deputy Chief of Mission of Iran. Mr Jaiswal said, New Delhi conveyed Tehran its deepest concerns and that it strongly condemned what has happened. He said, a precious Indian life has been lost and several Indian nationals have been injured. A couple of them are seriously injured. The Spokesperson said, India conveyed its strongest protest to the Iranian side on this matter, stating that these attacks must stop at the earliest. At the same time, there should be de-escalation, and the two sides should come to the negotiating table and take the path of dialogue and diplomacy so that peace and stability can be ensured in West Asia.

**(BYTE: RANDHIR JAISWAL)**

Responding to a question on protests in PoJK, Mr Jaiswal said the ongoing protests in PoJK are a direct consequence of Pakistan's decades-long systemic exploitation, denial of fundamental rights, and administrative oppression in areas under its illegal and forcible occupation. He pointed out that rather than addressing the legitimate grievances of the local populace, the Pakistani state has responded with extreme police brutality, and deploying lethal force against unarmed civilians that has resulted in tragic fatalities. He said New Delhi expects the international community to hold Pakistan fully accountable for these abuses and misdeeds.

**(BYTE: RANDHIR JAISWAL)**